ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 08.05.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వికారాబాద్, కొడంగల్ లో ఈరోజు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజలు చేశారు.

2. మూసీ పునర్జీవన ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులయ్యే వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.

3. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు వెళుతున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.

**4.** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎల్లుండి తెలంగాణ పర్యటన నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే భారీ బహిరంగ సభ ఏర్పాట్లను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఈరోజు సమీక్షించారు.

**రేవంత్ కొడంగల్**

దేశానికే మోడల్‌గా కొడంగల్‌ను తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ పునర్‌నిర్మాణానికి భూమిపూజ చేశారు. 430 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. లగచర్లను ఎడ్యుకేషనల్ హబ్‌గా

మార్చుతున్నామని చెప్పారు. కృష్ణానదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలన్నారు. కృష్ణా జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్ర పోనీయొద్దని స్థానిక నేతలకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు ముఖ్యమంత్రి పదవి దక్కిందన్నారు. కొడంగల్ నుంచే దౌల్తాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

**డెస్క్**

**మూసీ బాధితులు**

మూసీ పునర్జీవన ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులయ్యే వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈరోజు ప్రజా భవన్‌లో మూసీ పునర్జీవన మంత్రి వర్గ ఉపసంఘం చైర్మన్ భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబులను మధుపార్క్ రిడ్జ్ రెసిడెన్షియల్ అసోసియేషన్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు తమ వినతులను మంత్రులకు సమర్పించారు. నిర్వాసితులు వ్యక్తం చేసిన సందేహాలు, అపోహలను మంత్రులు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... మధుపార్క్ రిడ్జ్ బి-బ్లాక్ నివాసితులందరి విషయంలో ప్రభుత్వం అత్యంత సానుకూల దృక్పథంతో ఉందన్నారు. నగరవాసులకు స్వచ్ఛమైన గాలి, నీరు, పచ్చదనం అందించేందుకు చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగస్వాములు కావాలని వారిని కోరారు.

**డెస్క్**

**జూపల్లి కృష్ణారావు**

ప్రజా ప్రభుత్వం పేదల పక్షపాతి అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్ నగర్ పట్టణంలో SPM ఫ్యాక్టరీని పరిశీలించిన అనంతరం 270 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన ప్రతి

హామీ నెరవేర్చే దిశగా ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. అధికార ఎమ్మెల్యేలే లేకుండా ప్రతిపక్ష ఎమ్మెల్యేలే కాకుండా ఉన్నచోట కూడా నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

పిటిసి, ఆసిఫాబాద్

**సీతక్క**

గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు బలమైన వేదికగా నిలిచే జిల్లా మహిళా సమాఖ్య భవనాలు తెలంగాణలో రూపుదిద్దుకుంటున్నాయి. మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం, స్వయం సహాయక సంఘాల మహిళలకు శాశ్వత వేదిక కల్పించడం, మహిళా ఆర్థిక వ్యవస్థను గ్రామీణ స్థాయిలో మరింత విస్తరించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ భవనాలను నిర్మిస్తోందని మంత్రి సీతక్క తెలియజేశారు.

డెస్క్

**పశుపోషణ- మంత్రి అడ్లూరి**

పశుపోషణపై రాష్ట్రంలోని రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా, మద్దులపల్లి గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరంలో పాల్గొన్న మంత్రి... పశుపోషక రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వ పరంగా అందుబాటులోకి తీసుకువస్తామని, రైతులు పశుసంపద పెంపుపై దృష్టి సారించాలని కోరారు.

**బైట్ ... అడ్లూరి లక్ష్మణ్**

**పిటిసి, జగిత్యాల**

**సమీక్ష**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎల్లుండి తెలంగాణ పర్యటనకు విచ్చేస్తున్న నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే భారీ బహిరంగ సభ ఏర్పాట్లను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఈరోజు సమీక్షించారు. వేసవి వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని సభా

వేదికతో పాటు మొత్తం మైదానానికి షెడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు సుమారు రెండు లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నామని రామచందర్ రావు పేర్కొన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు సుమారు పదమూడు లక్షల కోట్ల రూపాయల నిధులు కేటాయించిందని గుర్తు చేశారు.

డెస్క్

**గవర్నర్**

హైదరాబాద్ లోని లోక్ భవన్ లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను ఈరోజు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి జీవన్ రెడ్డి కలిశారు. క్రికెట్ అభివృద్ధి, ప్రోత్సాహానికి హెచ్‌సీఏ చేపడుతున్న కార్యక్రమాలను కార్యదర్శి గవర్నర్ కు వివరించారు. తెలంగాణ యువ క్రికెటర్లకు మరిన్ని అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ప్రతిపాదిస్తున్న “టీజీ20 లీగ్” కార్యక్రమంపై కూడా గవర్నర్‌కు తెలియజేశారు.

**డెస్క్**

**వరంగల్ ఆకాశవాణి వాకథాన్**

ఆకాశవాణి 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా నేడు ఉదయం వాక్ థాన్ నిర్వహించింది. ఇందులో భాగంగా వరంగల్ ఆకాశవాణి కేంద్రం నిర్వహించిన వాక్ థాన్ కార్యక్రమాన్ని వ్యవసాయ పరిశోధన కేంద్రం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఆర్ ఉమా రెడ్డి ప్రారంభిచారు. బహుజన హితాయ బహుజన సుఖాయ; అందరివాణి ఆకాశవాణి; అనే నినాదాలతో ఆకాశవాణి ప్రాంగణం నుంచి ప్రారంభమైన వాక్ థాన్ కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వరకు సాగింది.

**బైట్: డాక్టర్ ఆర్ ఉమా రెడ్డి**

**పిటిసి, వరంగల్**

**మహబూబ్ నగర్ ఎమ్మెల్యే**

మహబూబ్ నగర్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తయారు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

**Byte: యన్నం శ్రీనివాస్ రెడ్డి**

**PTC, MBNR**

**రాజన్న సిరిసిల్ల**

ప్రతి భవన నిర్మాణ కార్మికుడు లేబర్ కార్డు తీసుకోవాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ సూచించారు. వేములవాడలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

బైట్ ... నజీర్ అహ్మద్

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**నిర్మల్ జిల్లా కలెక్టర్**

జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈరోజు మారథాన్ ను నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జనాభా లెక్కల ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలు రూపొందించడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలకు ప్రణాళిక చేపడుతుందని వివరించారు.

పిటిసి, నిర్మల్

**హుస్సేన్ నాయక్..**

రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా, గూడూరులో రైతులకు స్ప్రే పంపుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

పిటిసి, మహబూబాబాద్